# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 360 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 18-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## ఢిల్లీ లో భూకంపం

- ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు
- రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
:దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు

-మిగతా 2 లో



# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం

### దారి మళ్లితే కఠిన చర్యలు తీసుకోండి..

- ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు
- నిరంతరం ఇసుక రీచ్‌లను తనిఖీ చేయండి
- ఇసుక అక్రమాలపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం

-మిగతా 2 లో



# కారణజన్ముడు కేసీఆర్

### కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్

- తెలంగాణ భవన్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- యావత్ తెలంగాణ జాతికి హీరో కేసీఆర్
- రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారు
- కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసు
- మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు,

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని

-మిగతా 2 లో



## కుల సంఘాలకు హైకోర్టు షాక్

- ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం

హైదరాబాద్,
కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై

-మిగతా 3 లో



## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

- ముస్లింలను తొలగిస్తేనే బీజేపీ ఆమోదిస్తుది
- కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

హైదరాబాద్,
కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని, ముస్లింలను

-మిగతా 2 లో



## ఢిల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

సీఎం ఎంపికలో బీజేపీ మల్లగుల్లాలు

న్యూఢిల్లీ,
ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు

-మిగతా 2 లో



## రాహుల్ కులం పేరుతో బీజేపీ వృర్థ రాజకీయం


- కులగణను పక్కదారి పట్టించే యత్నాలు
- బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

హైదరాబాద్,
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు

-మిగతా 2 లో

# భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

- అవి ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధి సూచికలు
- దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక భూమిక
- మన కుటుంబ వ్యవస్థే మనకు నిరంతర బలం
- భక్తుల విరాళాలతోనే పేదలకు సేవచేసే భాగ్యం
- ఇంటర్నేషనల్ టెంపుల్ ఎక్స్‌పోలో సీఎం చంద్రబాబు నాయుడు



తిరుపతి,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు దేవాలయాలు సజీవ సాక్ష్యాలని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మన దేశ సంస్కృతితో ఆలయాలకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని సీఎం చంద్రబాబు అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక

-మిగతా 2 లో

# కారణజన్ముడు కేసీఆర్

(మొదటి తరువాయి)

చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ



ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు**

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

# కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో.. తెలియదని, ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా అని బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్.. మేధావులారా?. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి.. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే.. ఓట్లు అడిగే బీజేపీకే ఉంది.. ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే.. ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా అని అన్నారు. ..బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది.. కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది,.. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు.. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?.. మేధావులారా?. కాంగ్రెస్ ను ఓడించండి? బీజేపిని గెలిపించండి' అని బండి సంజయ్ అన్నారు.

# భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

(మొదటి తరువాయి)

కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని వ్యాఖ్యానించారు. తిరుపతి వేదికగా 2వ ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పోను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో కలిసి ప్రారంభించారు చంద్రబాబు.. మూడు రోజుల పాటుఈ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కొనసాగనుంది..తిరుపతిలో ప్రారంభమైన అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం పలుకుతూ.. ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుంభమేళాలో 55 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని చెబుతూ..ఇదొక మహత్తర ఘట్టమని అన్నారు. అంటే, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని అభివర్ణించారు.. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయారవుతున్నాడు. టెక్నాలజీ వినియోగంతో మనం మరింత ముందుకెళ్లాలి. ఆధ్యాత్మికవైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. కుటుంబ వ్యవస్థ మన దేశానికి అతిపెద్ద బలం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర అన్నారు. దేవుడికి సేవచేయడం అన్నింటికంటే ఎంతో గొప్పది. తిరుమల బాలాజీ అంటే కోట్లాది మంది భక్తుల విశ్వాసం. నమ్మకం. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం. తిరుమలలో 75శాతం పచ్చదనం ఉండేలా చూస్తున్నాం. ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగిస్తాం. దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం అని చంద్రబాబు అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. నిత్యం లక్షలాది మంది భక్తులు అన్నప్రసాదం తీసుకొంటున్నారు. ప్రపంచ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మనం కోరుకుంటాం అని చెప్పారు. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయి. ఇంకా పెరగాలి. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారని మోడీ గురించి చెప్పారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం ముందున్నాం. దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టం. 2047 నాటికి మనం నంబర్. 1 లేదా 2కు చేరుకోవాలి. పి4 విధానంలో దేశంలో మౌలికవసతులు మరింత పెరగాలి. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచాం. ఏడు నెలల్లోపే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామన్నారు.. అర్చకులకు జీతాలు ఇస్తున్నాం. వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నాం. పెద్ద దేవాలయాలకు కమిటీలు వేసి వాటి ద్వారా నిర్వహిస్తున్నాంఅని చంద్రబాబు వివరించారు. కోట్లమంది భక్తులు విరాళాలు ఇస్తున్నారు.. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం అని బాబు అన్నారు. అన్నదానం ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. దానికి రెండువేల కోట్లు విరాళాలు రూపంలో వచ్చాయి.. ప్రాణాదానం ట్రస్ట్ కు 440 కోట్లు విరాళంగా వచ్చాయని వెల్లడించారు..దేశ, విదేశాలలో వెంకటేశ్వర స్వామి ఆలయాలు పెరుగుతున్నాయి.. ఇంకా పెరగాలని కోరుకుంటున్నానని అన్నారు.. మన సంస్కృతి , వారసత్వ పరిరక్షణకు దేవాలయాలది ప్రధాన పాత్ర అని పేర్కొన్నారు..మరోసారి ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు సీఎం చంద్రబాబు.. దేశానికి సరైనా సమయంలో సరైనా ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్నారని పేర్కొన్నారు.. రాష్ట్రంలో అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. దేవుడి సేవ చేయడం.. అన్నిటికన్నా గొప్పది.. పక్కవాడికి మోసం ఈ జన్మలో కర్మఫలం అనుభవించాలి అంటూ వ్యాఖ్యానించారు. మన దేవాలయాల చరిత్ర ఎంతో పురాతనమైనదని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. దక్షిణ భారత్‌లోని ఆలయాలు చూసి విదేశీయులు ఆశ్చర్యపోతున్నారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయాలు ఎలా కట్టారని అడుగుతారు. దేవాలయాల ప్రాంగణాల్లో ఆనాడు విద్యార్థులకు బోధన జరిగేది. ఇవాళ 55 శాతం మంది పర్యాటకులు ధర్మ పర్యటన చేస్తున్నారు.

# రాహుల్ కులం పేరుతో బీజేపీ వ్యర్థ రాజకీయం

(మొదటి తరువాయి)

జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ఆదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోంద న్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఢీల్లీ లో భూకంపం

(మొదటి తరువాయి)

సంభవించాయి. దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

(మొదటి తరువాయి)

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కుల సంఘాలకు హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

# భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

(మొదటి తరువాయి)

వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది

## తెలుగు పంచాంగం 18/2/2025,మంగళవారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:44
సూర్యాస్తమయం: సాయంత్రం 6:15

**తిథి:**
కృష్ణ పక్ష షష్టి – ఫిబ్రవరి 18 ఉదయం 4:53 నుండి ఫిబ్రవరి 19 ఉదయం 7:32 వరకు

**నక్షత్రం:**
చిత్త – ఫిబ్రవరి 17 ఉదయం 4:31 నుండి ఫిబ్రవరి 18 ఉదయం 7:35 వరకు
స్వాతి – ఫిబ్రవరి 18 ఉదయం 7:35 నుండి ఫిబ్రవరి 19 ఉదయం 10:39 వరకు

**శుభ సమయాలు:**
అమృతకాలం: మధ్యాహ్నం 1:14 నుండి 3:02 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:26 నుండి 1:11 వరకు

**అశుభ సమయాలు:**
రాహుకాలం: మధ్యాహ్నం 3:22 నుండి సాయంత్రం 4:49 వరకు
యమగండం: ఉదయం 9:37 నుండి 11:03 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 9:02 నుండి 9:48 వరకు, రాత్రి 11:14 నుండి 12:04 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 1:54 నుండి 3:42 వరకు

**పండితుల సూచన:**
మంగళవారం రోజున హనుమాన్ స్వామిని పూజించడం శ్రేయస్కరం. హనుమాన్ చాలీసా పఠించడం, వ్రతాలు చేయడం ద్వారా శక్తి, ధైర్యం పొందవచ్చు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**దేవరకొండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు దేవరకొండ పట్టణంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ ఆవరణలో మొక్కలు నాటడం మరియు కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మరియు రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, “మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందింది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి శుభాష్ గౌడ్, గాజుల రాజేష్, నల్లగాను సత్యనారాయణ, విరమోని అంజి గౌడ్, కడారి సైదుల్ యాదవ్, నేనావత్ కళ్యాణ్ నాయక్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, కొండ భీమనపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వంగూర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూర్ మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంకు చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా, స్థానికంగా ఏర్పాటు చేసిన కేసీఆర్ డీజే పాటలకు నృత్యాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగూర్ మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వేనేపల్లి గణేష్ రావు, శ్రీ మంద రాజేందర్ రెడ్డి, వంగూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సంధ్య నరసింహారెడ్డి, మండల సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జీవన్, వంగూర్ గ్రామ మాజీ సర్పంచ్ అక్కి లావణ్య, ఎల్ల గౌడ్, అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ గౌరమ్మ, లక్ష్మణ్, వంగూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండ్లపల్లి జంగయ్య, గాజర గ్రామం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట్ల నిరంజన్, రంగాపూర్ గ్రామ సీనియర్ నాయకులు నరేష్, మాచినేనిపల్లి దేవేందర్, ఆర్కపల్లి పరమేష్, చౌదర్పల్లి గ్రామ నాయకులు నాగేష్, సర్వారెడ్డిపల్లి తండా పకీర, లక్ష్మణ్, మండల నాయకుడు వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ షాద్ నగర్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం




**షాద్ నగర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని బజరంగ్ దళ్ షాద్ నగర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ రక్తదాన శిబిరం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేయబడింది. షాద్ నగర్ పట్టణ ప్రముఖులు, శివాజీ మహారాజ్ అభిమానులు, పట్టణ రాజకీయ నాయకులు, యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని, దీన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా తలసేమియా చిన్నారులకు అవసరమైన రక్తాన్ని సేకరించి, వారి భవిష్యత్తు కోసం ఉపయోగపడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
సంప్రదించాల్సిన నెంబర్లు: గిరి: 9640968995 వినయ్: 8522887511

## కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్యకర్తల సమక్షంలో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి హాజరై, కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ రహదారిపై టపాకాయలు కాల్చారు. అనంతరం కస్తూరి బాలికల పాఠశాలలో చెట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, “తొలి ఉద్యమకారుడు మరియు తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని,” అన్నారు. అదేవిధంగా, “మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,” అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు మరియు మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, రైతు సమన్వయ మండల మాజీ అధ్యక్షులు భాస్కరరావు, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, నాగుల్ నాయక్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, వెంకటయ్య, మాజీ సర్పంచులు అంజి నాయక్, తిరుమలరావు, బాల లక్ష్మయ్య, సోమయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్, చంద్రమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యువ నాయకులు జంగిల్ ఆనంద్, పోలి అశోక్, రమేష్ గౌడ్, పిల్లి దేవేందర్, జోగయ్య, లాలయ్య, భీమయ్యగౌడ్, గండికోట రాజు, జంగిల్ ప్రసాద్, రవి, ప్రవీణ్, కళాకారుడు వెంకటేష్, ఎంఎస్ గౌడ్, చంద్రమౌళి, బాలకృష్ణ, కొండల్, శేఖర్, హనుమంతు నాయక్, రాజు నాయక్, ఈదులపల్లి శ్రీనివాసులు, పిల్లి శీను ముదిరాజ్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, సక్రు నాయక్, గోరేటి దశరథ్, శ్రీనివాస్, నరసింహ, సత్యం, జగన్, మహేష్, శివరాజ్, శరీరాములు, దేవదాస్, యాదయ్య, అనిల్ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అజ్ఞాత నంబర్ల నుంచి మిస్డ్ కాల్స్‌తో జాగ్రత్త



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇటీవల సైబర్ నేరగాళ్లు గుర్తు తెలియని నంబర్ల నుంచి మిస్డ్ కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ౦371(5), ౦381 (2) వంటి నంబర్ల నుంచి వచ్చిన మిస్డ్ కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లో తిరిగి కాల్ చేయొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
అతిక్రమమైన కాల్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతూ, ౨90 లేదా ౨09 డయల్ చేయమని అడుగుతారు. ఈ కోడ్లను డయల్ చేస్తే, నేరగాళ్లు మీ ఫోన్ ను హ్యాక్ చేయగలరు.

**జాగ్రత్తలు:**
గుర్తు తెలియని నంబర్ల నుంచి మిస్డ్ కాల్స్ వచ్చినప్పుడు, తిరిగి కాల్ చేయకండి.
౦371(5), ౦381 (2) వంటి నంబర్ల నుంచి వచ్చిన కాల్స్ లో ప్రత్యేక కోడ్లను డయల్ చేయకండి.
ఫోన్ సెక్యూరిటీ పై శ్రద్ధ వహించండి.
సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడానికి

**సూచనలు:**
ఎప్పటికప్పుడు మీ ఫోన్ సెక్యూరిటీ అప్డేట్ చేయండి.
అనుమానాస్పద కాల్స్‌ను విస్మరించండి.
మీ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడానికి జాగ్రత్త వహించండి.

## షాద్ నగర్‌లో అమృత్ 2.0 అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**షాద్ నగర్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లో కేంద్రం మంజూరైన రూ. 27.5 కోట్ల నిధులతో అమృత్ 2.0 స్కీం అభివృద్ధి పనులను ఎంపీ డీకే అరుణ మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, “రాజకీయ పార్టీల వేరుకప్పటికీ అభివృద్ధి కోసం కలిసి పని చేయడం ఎంతో ముఖ్యమని” అన్నారు. అమృత్ పనులు కొన్ని చోట్ల స్థల సేకరణ వల్ల ఆలస్యమయ్యాయని, అధికారులు చొరవ చూపి అన్ని పనులను ఒకే సమయం లో పూర్తి చేసేలా చూడాలని సూచించారు. అధికారులతో మాట్లాడుతూ, “పార్లమెంట్‌లోని అన్ని మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున కేంద్రం నిధులు విడుదల చేస్తోంది. ఇప్పటి వరకు అన్ని మున్సిపాలిటీలకు కలిపి అమృత్ స్కీం కింద రూ. 397 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్లు తొందరగా పనులు పూర్తి చేయాలని” ఆమె అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో 24 గంటలు తాగునీరు అందించేందుకు అమృత్ స్కీం కింద కేంద్రం నిధులు విడుదల చేస్తోంది. షాద్ నగర్ మున్సిపాలిటీకి రూ. 28 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం వాటా, మున్సిపాలిటీ వాటా కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విషయంపై ఎమ్మెల్యే చొరవ చూపాలని” ఎంపీ డీకే అరుణ సూచించారు. ‘ఈ అమృత్ స్కీం పనులలో భాగంగా మొదటి ఫేస్‌లో మంచి నీటి వసతి కలపించడం, 2 వాటర్ ట్యాంకులు, 50 కిలోమీటర్ల పైప్ లైన్స్ నిర్మాణం జరుగుతాయి” అని చెప్పారు.

## ప్రజావాణి ఫిర్యాదుదారులకు అండగా ఉంటాం

### – జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూలు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ మాట్లాడుతూ, “ప్రజావాణి ఫిర్యాదుదారులకు అండగా ఉంటామని” అన్నారు. ఈ సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఎస్పీకి వివరించారు. ఎస్పీ గై క్యాడ్ వైభవ్ రంగనాథ్, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, జిల్లా ఎస్పీ గై క్యాడ్ వైభవ్ రంగనాథ్ హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

## మట్టి - మన భవిష్యత్తును కాపాడే ప్రాణాధారం!

మీరు శ్రద్ధగా ఆలోచించారా? మనం నిత్యం మట్టిపై నడుస్తాం, మట్టిలో పండిన ఆహారాన్ని తింటాం, కానీ మట్టి విలువ ఏమిటో ఎంతమంది గుర్తించగలుగుతున్నాం?

ఒక్క క్షణం ఊహించండి మట్టిలోని సారం పూర్తిగా కోల్పోతే?

మన భూములు పండించలేకపోతే?

ఆహార ఉత్పత్తి పడిపోతే?

ఈ సమస్యను ఎదుర్కోవడానికి సమయం మిగిలే ఉందా?

అందుకే మట్టిని కాపాడుకోవడం మన అత్యవసర బాధ్యత!

**మట్టిని గౌరవించకుంటే-మన భవిష్యత్తే ప్రశ్నార్థకం!**

**ఐక్యరాజ్యసమితి స్పష్టం చేసింది:**

- ప్రస్తుత వ్యవసాయ విధానాలు కొనసాగితే, కేవలం 80-90 పంటలే మిగిలి ఉంటాయి.
- 40-50 ఏళ్లలోనే మట్టి పూర్తిగా నిస్సారమై, వ్యవసాయ భూములు నాశనమవుతాయి.
- 2045 నాటికి జనాభా 930 కోట్లు చేరుకోనుండగా, మనం ఉత్పత్తి చేసే ఆహారం 40% తగ్గిపోతుంది.
- ఈ భయంకరమైన ఆహార కొరత ప్రపంచ యుద్ధాలకు దారి తీసే ప్రమాదం ఉంది!

**మట్టి ఎందుకు అంతరించిపోతోంది?**

- రసాయనిక ఎరువుల అధిక వినియోగం - మట్టిలోని సూక్ష్మజీవులను నాశనం చేస్తోంది.
- అధిక సాగు - అక్రమ ఇసుక తవ్వకం - భూమిలో సేంద్రియ పదార్థాలను పూర్తిగా తరిగిస్తోంది.
- అడవుల నరికివేత - కరువు పరిస్థితులు -మట్టిని ఎండిపోయేలా చేస్తూ, దాన్ని మరింత బలహీనంగా మారుస్తున్నాయి.

మట్టిని ఓ జీవ పరిణామ వ్యవస్థగా చూశామంటే, దానిలో కోటానుకోట్ల సూక్ష్మజీవులు మనకు సహాయపడుతున్నాయనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. కానీ, రసాయనిక ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం, అధిక సాగు, అక్రమ ఇసుక రవాణా, అత్యధిక నగరీకరణ, అడవుల నరికివేత వంటి కారణాలతో మట్టిలోని జీవం తరిగిపోతోంది.

**గణాంకాల ప్రకారం:**

-సగటు వ్యవసాయ భూమిలో కనీసం 4% సేంద్రియ పదార్థం ఉండాలి, కానీ ఇప్పుడు 1% కంటే తక్కువగా ఉంది.

- 1920లో ఒక నారింజలో లభించే పోషకాలు, 2020 నాటికి పొందాలంటే 8 నారింజలు తినాల్సిన పరిస్థితి!
- గత 100 ఏళ్లలో 50% భూమి సారాన్ని కోల్పోయింది.

**ఇప్పటికైనా జాగ్రత్తపడదాం!**

- మట్టి రక్షణ కోసం మనం చేయాల్సింది ఏమిటి?
- సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి-రసాయనాలను పూర్తిగా తగ్గించాలి.
- అడవులను సంరక్షించాలి - చెట్లు నాటాలి, నేల కోల్పోతున్న తేమను నిల్వ చేయాలి.
- వ్యవసాయంలో బహుళ పంటల విధానం, కవర్ క్రాప్స్ ప్రోత్సహించాలి.

-నీటి పొదుపు విధానాలు పాటించాలి- భూమిని తడిగా ఉంచి, మట్టిలో జీవాన్ని కాపాడాలి.

- ప్రజల్లో అవగాహన కల్పించాలి - మట్టి విలువపై చైతన్యం కలిగించాలి.

**మట్టిని కాపాడటం అంటే భవిష్యత్‌ను కాపాడటం!**

మట్టి మన పూర్వీకుల నుంచి వచ్చిన అమూల్యమైన వారసత్వం. మనం దాన్ని భవిష్యత్ తరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత వహించాలి.

**ఇంకా ఆలస్యం చేయొద్దు!**

- ఇప్పుడు మట్టిని కాపాడితేనే, రాబోయే తరాలు మనం చూసిన రంగుల భూమిని చూసే అవకాశం ఉంటుంది!

**"మట్టిని కాపాడుదాం - మన భవిష్యత్తును నిలబెట్టుదాం!"**



వ్యాసకర్త
చెరుకు జంగయ్యగౌడ్

## డిల్లీలోని లీడర్షిప్ కాంక్లేవ్‌కు ఎంపికైన శివ కుమార్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్‌ను ఈ నెల 21-22 తేదీల్లో డిల్లీ లోని భారత్ మండలం లో నిర్వహించనున్న స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ సంస్థ ఆధ్వర్యంలో జరిగే లీడర్షిప్ కాంక్లేవ్‌కు ఎంపిక చేశారు. ఈ కాంక్లేవ్‌లో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో దేశాభివృద్ధికి కృషి చేస్తున్న యువతను ఎంపిక చేసి, వారి ఆలోచనలను ప్రముఖ వక్తలతో చర్చించే అవకాసం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రముఖ నాయకులు, వక్తలు పాల్గొని, యువతతో మాట్లాడనున్నారు. శివ కుమార్ మాట్లాడుతూ, "ఈ సమావేశంలో యువత వ్యవసాయ అభివృద్ధి మరియు సామాజిక సేవ కార్యక్రమాలపై ఎలా పనిచేయాలి అనే అంశాలను వక్తల దృష్టికి తీసుకెళ్తాను" అని తెలిపారు.

## పాఠకులకు గమనిక:




**మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.**

**మమ్మల్ని సంప్రదించడానికి:**

**ఇమెయిల్:** neelagiriexpress@gmail.com

**సంప్రదింపు నెంబర్: 9705770909**

**మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.**

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు టిఫిన్ బాక్సులు అందజేత





**కడ్తాల్,ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**

కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామం లో భారతీయ జనతా పార్టీ నాయకుడు జంగం వెంకటేష్ గౌడ్ కుమారుడు జంగం భార్గవ్ రాజు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఎక్వాయి పల్లి ZPHS స్కూల్ మరియు UPS స్కూలలో టిఫిన్ బాక్సులు పంపిణి కార్యక్రమనికి ముఖ్యఅతితులు జాతీయ బీసీ కమిషన్ పూర్వ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరై విద్యార్థులకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ.... పుట్టినరోజు వేడుకలు ఎక్కడో జరుపుకొని డబ్బులు వృధా చేయడానికి అంటే ప్రభుత్వ పాఠశాలలో జరుపుకొని విద్యార్థులకు టిఫిన్ బాక్స్ లను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎక్వాయిపల్లి గ్రామ పెద్దలు యువకులు భారతీయా జనతా పార్టీ సీనియర్ నాయకులు జిల్లా మండల నాయకులు కార్య కర్తలు, ఎక్స్ ఎంపీపీ వీరయ్య జిల్లా కౌన్సిల్ మెంబర్ మాలే శ్రీశైలం గౌడ్ రాష్ట్ర నాయకులు కంటే కార్ భగీరథ మండల అధ్యక్షులు దోనాదుల మహేష్ మాజీ అధ్యక్షులు మాన్యా నాయక్ రెడ్డినాయక్ యాదయ్య పాండు నారాయణ బాబు సింహాద్రి మల్లేష్ రమేష్ రాజు శ్రీనివాస్ చారి శ్రీను రఘుపతి వీరేష్ సుదర్శన్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .

## కుతోటపల్లి గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆర్ఎస్ పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆకు తోటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బర్ల వేంకటయ్య, అమనగల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు హాజీ పాషా, మరియు రంగయ్యలు మాట్లాడుతూ, "కేసీఆర్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయి" అని అన్నారు. వేదికపై కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు దాస్ బాలయ్య గౌడ్, శేఖర్, బాలకృష్ణ, దోడ్డమోని కృష్ణ, సాయి, బాల్ రామ్, నితీష్ రెడ్డి, కోప్పుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆమనగల్లు కు కేటీఆర్





**ఆమనగల్లు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్లులో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష సభ నిర్వహించనుంది. ఈ సభకు మాజీ మంత్రి మరియు బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పర్యవేక్షణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భారీ వేదికను నిర్మించారు. ప్రజలు కూర్చోవడానికీ అనుగుణంగా మ్యాట్లు తదితర ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని జాతీయ రహదారి పొడవునా, మాడ్గుల మండలానికి వెళ్లే మార్గంలో సభాస్థలి వరకు గులాబీ జెండాలు, భారీ కటౌట్లు, ప్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఆమనగల్లు పట్టణం గులాబీమయమైంది. సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సభాస్థలికి చేరుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, "రైతు దీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. కేటీఆర్ ఉదయం 11 గంటలకు ఆమనగల్లుకు చేరుకుని, ప్రధాన కూడలి నుంచి భారాస నాయకులు, కార్యకర్తలతో కలిసి ఓపెన్టప్ జీప్ లో ర్యాలీగా సభాస్థలికి చేరుకుంటారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మాట్లాడిన అనంతరం కేటీఆర్ ప్రసంగిస్తారు" అని వివరించారు. నియోజకవర్గంలోని 7 మండలాలు, 2 మున్సిపాలిటీల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, రైతులు, అభిమానులు తరలివచ్చి నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాల్ రాజ్



**కడ్తాల్, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కేసీఆర్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి జరిగాయని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. బిఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వేదికపై కేకు కట్ చేశారు. ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాల్ రాజ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. రహదారిపై టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ ఎంపీపీ నిర్మల, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు సులోచన సాయిలు, గోపాల్ నాయక్, తులసీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాపు మళ్ళీ రావాలి..ప్రజల కష్టాలు తీర్చాలి..

-సంక్షేమ పథకాలలో తెలంగాణ నెంబర్ వన్ గా కేసీఆర్ పాత్ర అమోఘం.
-కేసీఆర్ లేని లోటు కనిపిస్తుంది..
-అభిమానుల,కార్యకర్తల మధ్యన ఘనంగా కేసీఆర్.జన్మదిన వేడుకలు.
-హాస్పటల్ లో పాలు,పండ్లు పంపిణి చేసిన మాజి శాసన సభ్యులు అంజయ్య యాదవ్.







**షాద్ నగర్, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేసీఆర్ హయాంలోనే అసలైన అభివృద్ధి జరిగిందని,ప్రస్తుతం తెలంగాణ లో కేసీఆర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని గుర్తు చేసుకున్నారు నియోజకవర్గం మాజి శాసన సభ్యులు,బీఆర్ఎస్ ఉద్యమ నాయకులు అంజయ్య యాదవ్...తెలంగాణ రాష్ట్ర సమితి నిర్మాత,ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన కృషివలుడు,రెండు సార్లు ముఖ్యమంత్రి గా చేసిన కల్వకుంట్ల కేసీఆర్ 70వ జన్మదినం సందర్బంగా నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా భారీ కేక్ కటింగ్ చేశారు... అనంతరం మొక్కలు నాటి,ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్లు పంపీణి చేశారు. ఈ సందర్బంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,,,ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,కష్టాలను చూసి ప్రత్యేక రాష్ట్రం కోసం సకల జనుల సమ్మె ద్వారా ఉద్యమాన్ని తీసుకొచ్చిన ఘనుడు కేవలం కేసీఆర్ మాత్రమేనని గుర్తు చేశారు.నీటి కష్టాలు చూసి మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికి మంచినీటిని అందించిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు.అందుకే కేసీఆర్ ను బాపు అంటూ ముద్దుగా పిలుచుకుంటారని తెలిపారు.దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేసిన ఘనత కేవలం కేసీఆర్ దక్కుతుందన్నారు.తెలంగాణ లో కేసీఆర్ మళ్ళీ రావాలని కోట్ల మంది మహిళలు,యువకులు,విద్యార్థులు కోరుకుంటూన్నారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా మళ్ళీ బీఆర్ఎస్ కు ప్రజలు పట్టం కడుతారని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,కేశంపేట మాజి ఎంపీపీ రవీందర్ యాదవ్,నందిగామ జడ్పీటీసీ ఈట గణేష్,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజి చైర్మన్ రాజవరప్రసాద్,సీనియర్ ఉద్యమ నాయకురాలు గడ్డం రాజ్యలక్ష్మి యాదవ్,మున్సిపాలిటీ మాజి చైర్మన్ నరేందర్,కేశంపేట మాజి కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్,మాజి కౌన్సిలర్లు,మాజి సర్పంచులు,మాజి ఎంపీటీసీలు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు...

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




**యాచారం, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ ఉద్యమకారుడు మరియు బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పలు చోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకుని యాచారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి గర్భిణీ స్త్రీలకు, రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. జనహృదయ నేత నిండు నూరేళ్లు జీవించాలని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యాచారం మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పచ్చ భాష, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, జెడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మాజీ ఎంపీపీ రజిత రాజు నాయక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, లిక్కి నర్సింహారెడ్డి, ఓరుగంటి యాదయ్య గౌడ్, ఎదటి సత్యపాల్, చిక్కుడుగుండాలు, ఐవిఎస్ రెడ్డి, బర్ల కృష్ణ, అంజయ్య పంది శేఖర్, పులి నరసింహ, యువ నాయకులు కాజు మహమ్మద్, కల్లూరు శివకుమార్, జానీ మహమ్మద్, మండలి గోపాల్, సంఘం రాజు, బొల్లంపల్లి వెంకటేష్, భీమ్ యాదవ్, పోలే జంగయ్య, పోలే మహేష్, శ్రీశైలం, సాయికిరణ్, సంపత్, ఆనంద్, కిషన్ నాయక్, శివ, షమీం, అజ్మత్, అచ్చుని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రైతు దీక్ష ఎందుకు చేస్తున్నాడో చెప్పాలి

– బోసు రవి




**కడ్తాల్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి మాట్లాడుతూ, “కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ కేంద్రానికి వస్తున్నారని” విమర్శించారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క రైతును పట్టించుకోలేదని, ఈరోజు రైతు దీక్ష పేరుతో దొంగ దీక్ష చేయబోతున్నందుకు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఏకకాలం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ అని చెప్పి, విడుదలవారీగా చేసి అది కూడా 10% కూడా చేయలేదని విమర్శించారు. గత రెండు దఫాలుగా దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి, దళితులను నిండా ముంచిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని దళితులను దగా చేసిన ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. అదేవిధంగా రైతులకు పంటలకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా మోసం చేశారని, వరి వేస్తే ఊరి అన్న కేసీఆర్ స్వయంగా వరి వేసుకోవచ్చని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల హయాంలో రైతు బంధు పేరుతో గుట్లకు, చెరువులకు, వెంచర్లకు, రోడ్లకు మరియు భూస్వాములకు కమిషన్ కల్పించిన ప్రభుత్వమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఒక సంవత్సర కాలంలో ఆరోగ్యారేంటిలు అమలు పరచడం జరుగుతుందని, 10 సంవత్సరాల కాలంలో ఏ దారాల కన్నా రేషన్ కార్డు ఇచ్చారని, ఏవత్కారుల కన్నా ఇల్లు కట్టించారని గుర్తు చేశారు. రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు వేస్తున్నామని, ఇప్పటికే చాలామంది రైతులకు ఎకరాకు 6000 రూపాయలు బ్యాంక్ ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అదేవిధంగా భూమిలేని గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రైతు ఆత్మీయ భరోసాలో భాగంగా ఇప్పటికే 6000 రూపాయలు జమ చేశామని, సంవత్సర కాలానికి 12 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఎండాకాలం తాగునీటి సరఫరా పై హైదరాబాద్ లో అధికారులతో ఎమ్మెల్యే కసిరెడ్డి సమీక్ష



**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా పరిధిలోని కడ్తాల, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల్లో మిషన్ భగీరథ అధికారులు హైదరాబాద్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. సమీక్షలో రాబోయే ఎండాకాలం పట్ల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈలు మోహన్ రెడ్డి, రామకృష్ణ మరియు ఏఈ లు పాల్గొన్నారు. సమీక్ష సమయంలో ఎండాకాలం ప్రత్యేకంగా ప్రజల నీటి అవసరాలు పూర్తిగా సరిచేయడానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, “ప్రజలకు నీటి సరఫరా సమయానికి అందించడం అధికారుల బాధ్యత” అని అన్నారు. అందుకోసం ప్రతి గ్రామంలో సరిపడిన నీటి నిల్వలను అందుబాటులో ఉంచాలని, ముందస్తుగా ఎలాంటి రుకవతలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

“ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!”
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కొందుర్గు కబడ్డీ టోర్నమెంట్‌కు ఆహ్వాన పత్రాలు అందజేత



**కొందుర్గు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫిబ్రవరి 19న హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించనున్న 11వ ఓపెన్ టూ ఆల్ మరియు రూరల్ కబడ్డీ టోర్నమెంట్‌కి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మరియు అందే బాబయ్యలను ఆహ్వానించేందుకు ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్ గౌడ్, వంశీ కృష్ణ, మల్చలం మురళి, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ల వెంకటేష్, శ్రీనివాస్ చారి, ఋషికేష్, రణధీర్ గౌడ్, అరవింద్ చారి, రఘురామ్ గౌడ్, బోయ కుర్మయ్య, పిట్టల సురేష్, కొమరబండ శ్రీశైలం, సుధాకర్, యాదయ్య, యాదగిరి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతి హీరో కేసీఆర్

– మంచి రెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 17( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మరియు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఇబ్రహీంప్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు రైతులతో కలిసి పండుగ వాతావరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణను సాధించారని గుర్తు చేశారు. కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కె.సి.ఆర్ కి తెలంగాణకు పేగుబంధం

**రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధియే కె.సి.ఆర్ ధ్యేయం**



**వనపర్తి, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కెసిఆర్ కు తెలంగాణతో పేగు బంధం ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి కేసీఆర్ ధ్యేయమని కెసిఆర్ జన్మదిన సందర్భంగా వనపర్తి మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం తన వ్యవసాయ క్షేత్రంలో అన్నారు. వృక్షార్చనతోకె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సింగిరెడ్డి.వాసంతిరెడ్డి వారివ్యవసాయ క్షేత్రంలో కె.సి.ఆర్ 71వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణను పాడిపంటలతో ఆకుపచ్చ తెలంగాణ చేసిన కె.సి.ఆర్ కృషికి గుర్తింపుగా కార్మికులతో కలసి మొక్కలు నాటి వృక్షార్చన చేపట్టి తమ ఆప్యాయత చాటుకున్నారు. ఈ సందర్భంగామాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 14ఏండ్ల సుదీర్ఘ పోరాటం రాష్ట్ర సాధన,రాష్ట్ర అభివృద్ధి ఒక్క కె.సి.ఆర్ కే సాధ్యమని అన్నారు.ప్రజలు కె.సి.ఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్నారు అనిఅయన అన్నారు.

## మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిడ్జిల్ లో నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం




**మిడ్జిల్, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మిడ్జిల్ మండల పరిధిలోని మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దాహం దృష్టిలో ఉంచుకొని నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మానవతా అభివృద్ధి కోసం ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ రమ్య సౌజన్య, పూర్వ విద్యార్థినిగా తాను చదువుకున్న మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 75 వేల రూపాయలు విలువచేసే డ్రింకింగ్ వాటర్ ప్యూర్ ఫిల్టర్ అందించారు. ఈ కార్యక్రమానికి మిడ్జిల్ పాఠశాల పూర్వ ఆచార్యులు మరియు ఉమ్మడి జిల్లా పి ఆర్ టి యు పూర్వ అధ్యక్షులు డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని, డాక్టర్ రమ్య నిర్వహించిన ఈ డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కుప్పగండ్ల గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వెల్దండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్ హాజరై, ఆయన ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

## రైతు దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జంగిలి యాదగిరి**



**వెల్దండ, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండల కేంద్రంలో ఈనెల 18న ఆమనగల్ పట్టణంలో జరగబోయే రైతు దీక్షకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారు. ఈ సందర్భంగా, వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి మాట్లాడుతూ, "రైతు దీక్ష కార్యక్రమానికి వెల్దండ మండల రైతులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలి" అని కోరారు. ఈ కార్యక్రమం గ్రామీణ రైతుల సమస్యలను పరిష్కరించడం, వారికి మద్దతు చూపడం లక్ష్యంగా ఉంది. అందుకే రైతులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజావాణిలో వచ్చే వినతులను పరిష్కరించే బాధ్యత అధికారులదే

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో యాదయ్య తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను పర్యవేక్షించాలి మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అవసరాలు ఏమేమి ఉన్నాయి అనే విషయాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో ఉపాధి హామీ సిబ్బందికి పని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం

**- మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా, ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహకారంతో ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా ఆమనగల్లు మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొడ్డుపల్లి జంగమ్మకు తన స్వంత నిధులతో కొత్తగా ఇంటిని నిర్మించి అందించారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా కోనాపూర్ గ్రామంలో జంగమ్మతో కలిసి రిబ్బన్ కట్ చేసి, గృహ ప్రవేశం చేయించారు. కొత్త ఇంట్లో సత్యనారాయణ స్వామి వతారం నిర్వహించి పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, "కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలు వెలకట్టలేనివి. ఆయన సేవలను కొనియాడుతున్నాము" అని చెప్పారు. గువ్వల బాలరాజు మాట్లాడుతూ, "కారణజన్ముడు కేసీఆర్ పుట్టిన రోజున ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించి ఇవ్వడం హర్షనీయమని" అన్నారు. అలాగే, "నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడం, ఆలయాల నిర్మాణం, నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం వంటి సేవలు ఎంతో గొప్ప విషయమని" కొనియాడారు. రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, "నియోజకవర్గంలోని పేద ప్రజలకు, అన్ని వర్గాలకు సహాయం చేసే అదృష్టం నాకు కలగడం చాలా సంతోషకరం. నిరంతరం నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పేద ప్రజలకు సేవ చేయడంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ముందుంటుందని" హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ ఎంపీపీ నిర్మల, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జునరావు, కోనాపూర్ గ్రామ అధ్యక్షుడు కడారి రాజు, నాయకులు సంజీవ, సూరిగిమల్ల శేఖర్, కంబాలపల్లి రవి, యాదగిరి, భద్ర, రాజు, కుమార్, జంగయ్య, మల్లేష్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

**-రోడ్డు ఇరువైపులా మొక్కలకు నీళ్లు పట్టాలి**
**-పెద్దమందడి ఎంపీడీవో సద్గుణ**





**పెద్ద మందడి, ఫిబ్రవరి 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాల రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలకు నీళ్లు పట్టించుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సద్గుణ సూచించారు వేసవి కాలం ఉన్నందువలన ప్రతి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీలో హరిత హారంలో నాటిన మొక్కల కు నీరు పట్టాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో సద్గుణ మాట్లాడుతూ మొక్కలను నీరు పోసి బతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది ఉందని అన్నారు మొక్కలు పెరిగి పెద్ద వృక్షాలు అయితాయని తర్వాత మంచి వాతావరణం ఉంటుందని వీటివల్ల వర్షాలు పడుతారని ఆమె అన్నారు. ఈ సంవత్సరం కూడా మండలంలోని 1 లక్ష 20 వేలు మొక్కలు నాటడానికి నర్సరీలో ప్లాంట్ సిద్ధం చేస్తున్నామన్నారు ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో 5 వేల నుండి 10 వేల వరకు మొక్కలు పెంచడానికి అన్ని ఏర్పాట్లు నిర్వహించాలన్నారు.

## ఆత్మ గౌరవ భవనం ట్రస్టులో పంచదాయులకు సమాన ప్రాధాన్యత కల్పించాలి -

**-నారోజు కుమారస్వామి చారి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవనం మరియు సంక్షేమ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ భగాయత్ లోని విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవన ప్రాంగణంలో గణపతి హెూమం, విశ్వకర్మ హెూమం , వాస్తు దోషనివారణ హెూమం, శల్య దోశ నివారణ హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ... ఉప్పల్ భగాయత్ లో ఉన్నటువంటి ఐదు ఎకరాల్లో విశ్వబ్రాహ్మణులందరికీ హక్కు కల్పించాలని, ఉప్పల్ భగాయత్ లో విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవనం మరియు సంక్షేమ ట్రస్టు ఏర్పాటు చేసారు కానీ తెలంగాణలో గుర్తింపు పొందిన విశ్వకర్మ సంఘాలనుండి ఇద్దరు చొప్పున తీసుకుని ట్రస్టు ఏర్పాటు చేస్తే బాగుండేదని, అలాగే పంచదాయులకు సమాన ప్రాధాన్యత కల్పించాలని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇప్పటికైనా ట్రస్టు విషయంలో పునరాలోచన చేసి అన్ని సంఘాలను కలుపుకుపోవాలని నారోజు కుమారస్వామి చారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధానకార్యదర్శి బండికట్ల వెంకటాచారు, కోశాధికారి బండోజు రవి చారి పాల్గొన్నారు.